మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జులై 13 ,ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో రహదారులతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పాలమూరు ఇక వెనుకబడిన జిల్లా కాదని అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ.359.09 కోట్లవ్యయంతో చేపట్టనున్న హ్యామ్ (హైబ్రిడ్అన్యుటీ మోడల్) ప్రాజెక్టు రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన సహచర మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం శంకుస్థాపన చేశారు. వీరితోపాటు రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి ఉన్నారు. ఈ హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ద్వారా ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థ భాగస్వామ్యంతో రోడ్లు నిర్మిస్తుంది. హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ద్వారా ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు ఆర్థిక భారాన్ని పరస్పరం పంచుకోవడంతో పాటు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా, సమర్థవంతంగా పూర్తయ్యే అవకాశం పెరుగుతుంది. ఇందులో భాగంగా ఆత్మకూరు రోడ్డుకి.మీ 27/0నుండి 31/7 వరకు పటిష్టపరచుట4.70 కి.మీ.6.04 కోట్లు, నాగర్‌కర్నూల్ జిల్లాలోని మాధారం నుండి మార్చాల రోడ్డు కి.మీ 0/0 నుండి 12/0 వరకు రెండు లేన్లకు వెడల్పు చేయుట 12.00 కి.మీ.32.96 కోట్లు, వనపర్తి జిల్లాలోని పెద్ద దగడ రోడ్డు నుండి వెలగొండ రోడ్డు (వయా గూడెం, బెక్కెం మియాపూర్ రోడ్డు కి.మీ 0/0 నుండి 16/6 వరకు రెండు లేన్లకు వెడల్పు చేయుట 16.60 కి.మీ. 45.60 కోట్లు, వెరసి జిల్లాలో 171.96 కి.మీ పొడవు హ్యామ్ రోడ్డు పనులకు రూ. 369.09 కోట్ల అంచనా విలువ గల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వనపర్తి రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి పాలమూరు జిల్లాలో పూర్తిస్థాయిలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రహదారుల అభివృద్ధికి రూ.3,000 కోట్ల నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కురుమూర్తి స్వామి దేవాలయానికి అద్భుతమైన రహదారులను మంజూరు చేశామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2028 నాటికి అద్దంలాంటి రహదారులను నిర్మిస్తామని పేర్కొన్నారు. పాలమూరు ఇక వెనుకబడిన జిల్లా కాదని, రహదారులతో –మిగతా4లో..



హైబ్రిడ్ అన్యుటీ మోడల్ కు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు కోమటి రెడ్డి, జూపల్లి, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

# సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

- రహదారుల నిర్మాణానికి భారీ ఎత్తున నిధుల మంజూరు
- ప్రాజెక్టులు పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు
- రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- గద్వాల జిల్లాలో రూ. 339 కోట్ల నిధులతో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు, ఇతర ప్రజాప్రతినిధులు

**గద్వాల జూలై 13,ప్రభాతవార్త :** సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో జోగులాంబ జిల్లా వ్యాప్తంగా వివిధ రహదారుల విస్తరణ, మరమ్మత్తుల నిర్మాణానికి రూ.339.39 కోట్ల నిధులతో చేపట్టిన హామ్ రోడ్ల పనులకు మంత్రి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సమీపంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే మొదట మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాక 3.18 కోట్ల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నమన్నారు. గృహ జ్యోతి పథకంతో నెలకు అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారికి పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మహిళలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారాఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంతో మహిళాసంఘాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 వేల కోట్లకు పైగా నిధులను మంజూరు చేయడం గర్వకారణమన్నారు. గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచడం ద్వారా కరువు పరిస్థితుల్లోనూ తాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకాన్ని కూడా ముందుకు తీసుకెళ్లే ఒదుకు కృషి చేస్తున్నామన్నారు.



**జిల్లాలో రోడ్లకు మహర్దశ..** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రోడ్లకు మహర్దశ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం హామ్ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులను మంజూ రు చేసిందన్నారు. గతంలోనూ మంత్రి జూపల్లి సహకారంతో గద్వాల నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ రహదారుల నిర్మాణానికి రూ.40కోట్ల నిధులనుమంజూరు చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లాలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గద్వాల నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి గుడ్డెందొడ్డి రిజర్వాయర్ ను సందర్శించి దాని సామర్థ్యాన్ని 15 టిఎంసిలకు పెంచేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అంతకుముందు ధరూర్ కు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు –మిగతా4లో..

# సురక్షిత రవాణా వ్యవస్థే లక్ష్యం

- రహదారులకు భూమి ఇవ్వడానికి రైతులు సహకరించాలి
- మక్తల్ సభలో రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రూ. 573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జులై 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గార్లకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డా. వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్–నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి, హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశామన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలో మక్తల్–నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని నిరంతరంకోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, రవాణా, ఆర్‌అండ్‌బీ శాఖల్లో చేపట్టిన పనులకు సుమారు రూ.40వేలకోట్ల బకాయిలు మిగిల్చడంతో పాటు రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం రాష్ట్రంపై మోపారని విమర్శించారు. పదేళ్లపాటు రోడ్లను సరిగా అభివృద్ధి చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. శంకుస్థాపన చేసిన మక్తల్–నారాయణపేట రహదారిని 12 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి, ప్రజలు కేవలం 20 నిమిషాల్లో నారాయణపేటకు చేరుకునేలా నిర్మిస్తామని చెప్పారు. రహదారి విస్తరణకు ప్రజలు సహకరించి అవసరమైన భూమిని ఇవ్వాలని, భూములు ఇచ్చే వారికి ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందని స్పష్టం చేశారు. –మిగతా4లో..





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

## అర్హుల ఓట్లు కాపాడాల్సిన బాధ్యత

మనందరిపై ఉంది : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



తహసీల్దార్ సరస్వతితో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**రేవల్లి, జులై 13 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలో ఓటర్ సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలనిమాజీ మంత్రి తహసీల్దార్‌కు సూచించారు. రేవల్లి మండల కేంద్రంలోని 306,307 బూతులలో బిఎల్‌ఓలకు పలు సూచనలు చేసిన మాజీ మంత్రి, అర్హుల ఓట్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రేవల్లి గ్రామ పంచాయతీలో నాయకులతో కలసి "సర్"(ఓటర్ జాబితా సవరణ) జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సమయం లేనందున బి.ఎల్.ఏలు ప్రత్యక్షంగా ప్రజలను కలసి వారికి అవగాహన కల్పించి తుది డ్రాఫ్టింగ్‌లో ఖచ్చితంగా ఓటు నమోదు చేయించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి గారిని అడిగి మండలములో జరుగుతున్న సర్ ప్రక్రియ జరుగుతున్న విషయం తెలుసుకున్నారు. కొన్ని బూతులలో బిఎల్‌ఓలకు ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉండడం వల్ల వారిపై తీవ్రఒత్తిడి ఉందని అవసరమైన సిబ్బందిని సమకూర్చి సకాలం లో ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి వెంట శివరామ్ రెడ్డి, ఖాజా, భాస్కర్‌రెడ్డి, నిరంజన్, సుధాకర్‌రెడ్డి, బిఎల్‌ఓలు హైమావతి, హరీశ్వర్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జూలై 13,ప్రభాతవార్త:** ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు చదువులో రాణిస్తారని, ఫలితంగా ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గద్వాలలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి సాధన చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. నులిపురుగుల నివారణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల చిన్నారులతో పాటు విద్యాసంస్థల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలు న్యూట్రీషన్ సమస్యలు లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలతో రక్తహీనతను నివారించవచ్చన్నారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంవలనఎలాంటి ఇబ్బంది లేదనిపేర్కొన్నారు. కలెక్టర్ పలువురు విద్యార్థులకు మాత్రలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మీ ఇతర వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




విద్యార్థినికి నులి పురుగుల మాత్రలను వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# యూరియా కొరత లేదు



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

- ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి
- యూరియా నిల్వలపై ఆకస్మిక తనిఖీ
- రైతులతో నాగర్‌కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖాముఖి
- సమస్యలపై ఆరా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 13 ప్రభాతవార్త:** రైతులకు ఎరువుల సరఫరా వ్యవస్థ పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధికారులు, సిబ్బంది, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గోదాములో నిల్వ ఉంచిన ఎరువులను పరిశీలించారు. ముఖ్యంగా యూరియా నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించారు. గోదాములో ఉన్న సన్నరకం, దొడ్డు రకం యూరియా బస్తాలను పరిశీలిస్తూ వాటి నిల్వలు, నాణ్యత, పంపిణీ విధానం గురించి వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వంనిర్దేశించిన విధానంలోనే యూరియా పంపిణీ జరుగుతోందా, అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయా, సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఎదురవుతున్నాయా అనే అంశాలపై సమగ్రంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కోసం వచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ఎరువుల పంపిణీ కోసం వినియోగిస్తున్న మొబైల్ యాప్ సక్రమంగా పనిచేస్తుందా, సాంకేతిక సమస్యలు ఏమైనా ఎదురవుతున్నాయా, యూరియా పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన సమస్యలను ఓపికగా విన్న కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం యూరియా కొరత లేదని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీ ప్రక్రియపై వ్యవసాయశాఖ అధికారులునిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా కొరత లేదా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధిక నీటి అవసరం ఉండే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. అలాగే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని అవసరమైన మేరకే పరిమితం చేస్తూ, సేంద్రియ ఎరువులు, జీవామృతం, ఘనజీవామృతం వంటి ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని పరిరక్షించడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని వివరించారు. సేంద్రియ వ్యవసాయం రైతులకు దీర్ఘకాలికంగాలాభదాయకంగా ఉంటుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.



శివుడికి జలాభిషేకం చేస్తున్న దృశ్యం

## వర్షం కోసం శివుడికి జలాభిషేకం

**చిన్నంబావి, జులై 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడెం గ్రామంలో వర్షాలు లేక వరుణ దేవుడు కరుణించకపోవడంతో వర్షాల రాకకోసం గ్రామ శివాలయంలో శివునికి జలాభిషేకం నిర్వహించారు. పంటలు ఎండిపోవడంతో రైతన్నలు దేవుడే దిక్కు అంటూ ఆకాశం వైపు చూస్తూ నిరీక్షిస్తు.. గ్రామస్తులంతా శివాలయంలో శివునికి పవిత్రంగా పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి జలాభిషేకం చేశారు. భజన, బొడ్డెమ్మ ఆటలతో వరుణ దేవుని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామదేవాదాయ కమిటీ సభ్యులు మేకల చిన్నఉషన్, తూముకుంట కుర్మయ్య, గొందిపర్ల శివుడు,కోటి వెంకటేశ్వర శెట్టి, మేకల బీరయ్య, బత్తులనారాయణ, ఈశ్వరమ్మ,నాగయ్యాచారి, సరస్వతి, జయలక్ష్మి, గోవిందమ్మ, లక్ష్మీ, సునీత, చిట్టెమ్మ, శివమ్మ, చంద్రమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడికే కన్నం!

బాలాంజనేయ స్వామి ఆలయంలో వెండి ఆభరణాలు చోరీ

**దేవరకద్ర, జులై13 ప్రభాత వార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో బాలాంజనేయ స్వామి దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఆలయంలోని వెండి గొలుసు మూడు, వెండి మొలతాడు, వెండి కాళ్ళ కడియాలు, వెండి కండ్లు, బొట్లు, వెండి ఆభరణాలు అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి కౌకుంట్ల మండలానికి చెందిన మ్యాదరి నవీన్ అనే వ్యక్తిపై అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ఆలయ పూజారి కృష్ణమూర్తి తెలిపారు. ఈ దేవాలయంలో ఇప్పటికీ మూడు సార్లు దొంగతనం అయినట్లు పూజారి తెలిపారు. ఇంతకుముందు హుండీ పగలగొట్టి డబ్బులు తీసుకొని పారిపోయిన వ్యక్తి మ్యాదరి నవీన్ ఇప్పుడు కూడా అతనే దొంగతనం చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు.



ఆలయ తలుపు తాళాలు పగులగొట్టిన దృశ్యం



సీఎం జిల్లాకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## రేపు పాలమూరుకు సీఎం

- అమర్ రాజా కంపెనీలో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంటుకు శ్రీకారం
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై13, ప్రభాతవార్త:** పాలమూరుకు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఇటీవల మిడ్జిల్, ఊరుకొండ పేట పర్యటన ముగించుకున్న సంగతి తెలిసిందే. రెండు మండలాల్లోపలు అభివృద్ధి పనులకుశంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సంగతి విదితమే. ఈ క్రమంలో బుధవారం మరొకసారి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంసమీపంలోని దివిటిపల్లి ఐటీటవర్‌ను సందర్శించనున్నారు. దివిటీ పల్లిలోని అమరరాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్‌లోకస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్‌ను రాష్ట్ర సిఎం ఎ.రేవంత్‌రెడ్డి ఈ నెల 15న ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం టి.జి.ఐఐసివి సి.అండ్ ఎం.డి కె శశాంక జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కంపెనీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అండర్‌ట్రైనీ సాయి శివాని, ఆర్‌డిఓ నవీన్, కంపెనీ ప్రతి నిధులు ఉన్నారు.



విద్యుత్ ఉప కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అధికారులు

## నేడు గద్వాలకు డిప్యూటీ సీఎం

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జూలై13,ప్రభాతవార్త:** ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 14న వివిధ విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం సమీపంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గురించి స్థానిక బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడారు. గ్రామంలోని యువత, బిఎల్‌ఎలు, వాలంటీర్ల సహకారం తీసుకొని ఎన్యుమరేషన్ ఫారాలను పూరించాలన్నారు. ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఝాన్సీ రాణి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, గ్రామ సర్పంచ్ భగవంతు, విద్యుత్ శాఖ అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## దశాబ్దాల నిరీక్షణకు తెర

### రూ.9 కోట్ల బీటీ రహదారి పూర్తి, అభివృద్ధికి బాట వేసిన సీఎం రేవంత్

**మద్దూరు, జులై 13 ప్రభాతవార్త :** మద్దూరు మండలం మోమినాపూర్ నుంచి నారాయణ పేట మండలం బండగొండ వరకు రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రహదారి పూర్తి కావడంతో రెండు గ్రామాల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. రహదారి అందుబాటులోకి రావడంతో రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన సర్పంచులు, రైతులు, ప్రజలు

ఎదుర్కొన్న రెండు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కల్పించిందన్నారు. ఈ రహదారి ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వేగవంతం కావడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల రాకపోకలు సైతం మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఎనుముల తిరుపతి రెడ్డికి కృతజ్ఞతగా మోమినాపూర్, బండగొండ గ్రామాల రైతులు, ప్రజలు సోమవారం పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోమినాపూర్ సర్పంచ్ గూళ్ల శ్రీదేవి-రవికుమార్, బండగొండ సర్పంచ్ రామచందర్, రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన లయన్స్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం

**మక్తల్ టౌన్, జులై 13 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం పట్టం రవి కన్వెన్షన్ హాల్‌లో మాజీ అధ్యక్షులు లయన్ ఏ. సత్యాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లయన్ డా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని



లయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి

అన్నారు. లయన్స్ ఐ హాస్పిటల్ నిర్మాణానికి 100 పడకల ఆసుపత్రి పరిసరాల్లో అర్ధ ఎకరం స్థలం ఇవ్వడానికి అంగీకరించారు. ఇన్స్టలేషన్ ఆఫీసర్ లయన్ ఎం. ప్రేమ్ కుమార్, పీడీజీ నూతన అధ్యక్షులు లయన్ టి.నాగరాజు, కార్యదర్శి లయన్ ఎస్. రమేష్ రావు, కోశాధికారి లయన్ బి. అంబాదాసు రావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. డాక్టర్స్ డే సందర్భంగా డా.పి.శ్రీరామ్, డా.అశోక్, డా.మణికంఠ గౌడ్, డా.టి.అక్షయ్ కుమార్‌లను సత్కరించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను మంత్రి శాలువాతో సన్మానించారు. 2026,27 సంవత్సరానికి గాను క్లబ్ ఇంటర్నేషనల్ ఫీజు రూ.2,50,000 చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ లయన్ కె. మోహన్ గౌడ్, జోన్ చైర్‌పర్సన్ లయన్ సరితా భట్టాడ్‌తో పాటు పలువురు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫారాల నమోదును గడువులోగా పూర్తి చేయాలి

### తహసీల్దార్ మహేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు

**మద్దూరు, జులై 13 ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా దమగాన్‌పూర్, పల్లెర్ల, నందిపాడు గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫారాల నమోదును తహసీల్దార్ మహేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఫారాన్ని పూర్తి వివరాలతో నమోదు చేసి, ఆధారాలను పరిశీలించి గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని బీఎల్ఓలకు సూచించారు. నర్సింహులు మాట్లాడుతూ ఓటర్లకు అవసరమైన సహకారం అందిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేపట్టాలని కోరారు. పరిశీలనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, అశోక్ గౌడ్, బీఎల్ఓలు ఓటర్లు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**బాలానగర్, జులై 13 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు పంపిణీ చేశారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో మాత్రలు అందించారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రలు వేశారు. ఈ సందర్భంగా డా. ఫరీదా బేగం మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తల్లిదండ్రులు సహకరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్ర తీసుకునేలా చూడాలని సూచించారు. నేరళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాత్రల పంపిణీని పరిశీలించారు. మండల వ్యాప్తంగా 6,172 బాలురు, 5,043 బాలికలకు మాత్రలను పంపిణీ చేశామన్నారు.

## ఆధార్ సేవలు సమర్థవంతంగా అందించాలి

### యూఐడీఏఐ రాష్ట్ర మేనేజర్ నరేష్ చంద్ర

**నారాయణపేట, జులై 13 ప్రభాతవార్త :**పేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న ఆధార్ ఆపరేటర్లకు ఆధార్ నమోదు, నవీకరణ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూఐడీఏఐ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ నరేష్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ఆధార్ నమోదు, అప్డేట్ ప్రక్రియ, ఈప్రాసెస్ విధానం, ధృవీకరణ ప్రక్రియలు, వివిధ ఆధార్ సేవలకు అవసరమైన చెల్లుబాటు అయ్యే సహాయక పత్రాలపై సవివరంగా అవగాహన కల్పించారు. యూఐడీఏఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న ఆధార్ ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, సేవల నిర్వహణలో నాణ్యత, ఖచ్చితత్వం, సామర్థ్యాన్ని పెంపొందించే అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం కె. విజయ్ కుమార్, జిల్లా మేనేజర్ కె. రామ్ మోహన్, జిల్లా మేనేజర్ (పాఠశాల విద్య) శివ ప్రసాద్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆధార్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్ వర్క్ అడ్జస్ట్‌మెంట్ నిలిపివేయాలి

**నారాయణపేట, జులై 13 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్ వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్ అసోసియేషన్ నాయకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్‌గా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా తమను ఎస్‌జీటీ క్యాడర్‌లో విధులు నిర్వహించేలా చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే తమ విద్యార్హతలు పదో తరగతి, ఇంటర్మీడియట్, టెక్నికల్ కోర్సు మాత్రమేనని, ప్రైమరీ సెక్షన్‌లో విధులు నిర్వహించేందుకు అవసరమైన టెట్ అర్హత తమకు లేదని వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం టెట్ అర్హత లేకుండా ప్రైమరీ సెక్షన్‌లో విధులు నిర్వహించేందుకు తాము అర్హులు కాదని, ఈ పరిస్థితుల్లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ అమలు చేస్తే తమ ఉద్యోగ భద్రతకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం, జిల్లా అధికారులు ఈ విషయంపై చొరవ తీసుకుని వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయణ చారి, అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి సలీం, కోశాధికారి పి. సాయినాథ్, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు మనోహర్, హర్షత్, సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణలో లోపాలు సవరించాలి

### కలెక్టర్ కార్యాలయంలో రైతుల వినతి

**నారాయణపేట, జులై 13 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం గడిమునకన్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ ప్రక్రియలో జరిగిన లోపాల కారణంగా భూముల వివరాలు, సర్వే నంబర్లు, విస్తీర్ణం తదితర అంశాల్లో తేడాలు వచ్చాయని రైతులు తెలిపారు. ఈ తప్పిదాల



కలెక్టర్ కార్యాలయంలో రైతులు వినతి

వల్ల తమకు అందాల్సిన రైతు భరోసా సహా ప్రభుత్వ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దామరగిద్ద తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డుల నమోదులో జరిగిన పొరపాట్ల కారణంగానే సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. తాము తరతరాలుగా సాగు చేస్తున్న భూముల వివరాలు సక్రమంగా నమోదు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. భూసేకరణ సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించకుండా వివరాలు నమోదు చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించి రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సరిచేసి, నిలిచిపోయిన రైతు భరోసా సహా ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను రైతులు కోరారు.

# ఆరోగ్యవంతమైన పిల్లలే దేశ భవిష్యత్తు..

### ఆల్బెండజోల్ మాత్రతో నులిపురుగులకు చెక్

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అరుణ రెడ్డి

**నాగర్‌కర్నూల్, జులై 13 ప్రభాతవార్త :** ఆల్బెండజోల్ మాత్రలతో పిల్లలలో నులిపురుగులను నిర్మూలించి ఆరోగ్యానికి భరోసా కల్పించవచ్చని జిల్లాఅదనపుకలెక్టర్ (రెవెన్యూ) అరుణరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అరుణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో నులి పురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక శారీరక ఎదుగుదల సరిగ్గా ఉండదని తెలిపారు. కడుపు నొప్పితో తరచుగా అనారోగ్యానికి గురి కావడం వల్ల పిల్లలు పాఠశాలకు గైర్హాజర్ కావడం వలన చదువులో వెనుకబడతారని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు చదువులో మెరుగ్గా రాణించగలుగు తారని, కావున 119 సంవత్సరాల వయసులలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా నులిపురుగుల సంక్రమణ వల్ల కలిగే



మాట్లాడుతున్న అధికారులు

నష్టాలను అరికట్టగలమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ మాట్లాడుతూ 2015 సంవత్సరంలో 60పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ఉండేదని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా పిల్లలలో 2శాతానికి నులిపురుగుల సంక్రమణ రేటుకు తగ్గించగలమని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, తల్లిదండ్రులు తమ పిల్లలకు నిస్సందేహంగా ఆల్బెండజూలు మాత్ర



చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

లు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలో ఈరోజు 2.2 లక్షల అర్హులైన 119 సంవత్సరాల వయసుగల అర్హులైన పిల్లలందరికీ, 1131 అంగన్‌వాడి కేంద్రాలలో, 900 ప్రభుత్వ ,147 ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఆర్.సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. భరత్ కుమార్ రెడ్డి, పాఠశాల జిహెచ్ఎం భాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు డా. వాణి,డా. మహతి, డా. అభిషేక్ , ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి, ఏపీఓ విజయ్, పర్యవేక్షణ సిబ్బంది పసియుద్దీన్, ప్రమీల, ఏఎన్ఎంలు సుజాత, అలివేలమ్మ, ఆర్‌బిఎస్‌కే ఫార్మసీ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఉప్పునుంతల, జులై 13 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థ ను బలోపేతం చేయాలంటే ఎన్నికల ప్రక్రియ పై ప్రతి పౌరుడికి సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అర్హుడైన ఓటర్ పేరు ఎన్నికల జాబితాలో ఎన్నికలసంఘం చేపడుతున్న ప్రక్రియకు ప్రజలు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ నమోదు వివరాల ధ్రువీకరణ అవసరమైన సవరణలు, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరుజాబితాలో నమోదు అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియ పై విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ బద్ధ హక్కు అర్హుడైన ప్రతి పౌరుడు మన ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అపోహలు, అసత్య



ఎస్ఐఆర్ సర్వేను పరిశీలిస్తున్న సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు

ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కోరారు. పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, ఎస్ఐఆర్ సర్వే సూపర్‌వైజర్ ఆదిత్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బిఎల్ఓలు అప్పోజు పద్మ, భార్గవి, పద్మ, స్వప్న, సరస్వతి, వార్డు సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ

**ఉప్పునుంతల, జులై 13 ప్రభాతవార్త :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.స్వప్న ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలో సంవత్సరం వయస్సు గల పిల్లల నుంచి 19 సంవత్సరాల వయస్సు లోపు గల చిన్నారులకు ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3971 మంది చిన్నారులకు మాత్రలు వేయడం జరిగిందని వైద్య అధికారిణి డా. స్వప్న పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని డా. స్వప్న మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల గల పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం వల్ల నులి పురుగులను నివారించే రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను అరికట్టవచ్చని ఆమె తెలిపారు. నులి పురుగుల మాత్రలు వేసుకోకుండా మిగిలిపోయిన చిన్నారులకు ఈ నెల 20 న మాప్ అప్ డే రోజున



ఉప్పునుంతల హైస్కూల్ లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు

మాత్రలు వేయడం జరుగుతుందని వైద్య అధికారిణి డా. స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, వైద్య అధికారిణి డా. స్వప్న, ఎంపిహెచ్ఓ మధునాయక్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఎఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రచయిత బాలకృష్ణ గౌడ్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు

**ధన్వాడ, జులై 13 ప్రభాతవార్త :** ధన్వాడ గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత, రంగస్థల నటుడు ముల్కమోళ్ళ బాలకృష్ణ గౌడ్‌కు ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంచార జాతుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో, సాంప్రదాయ కళల పరిరక్షణ సంస్థ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో విశేష సేవలు చేస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ఈ అవార్డులను ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన పదిమందిలో సాహిత్య, కళారంగంలో విశేషంగా రాణిస్తున్న బాలకృష్ణ గౌడ్ ఎంపిక కావడం విశేషం. చిత్తూరు జిల్లా ఫలమనేరులో 12.07. 2026 ఆదివారం జరిగిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు పూసల రవి, సాంప్రదాయ కళల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు మడవలి చిరంజీవి చేతుల మీదుగా బాలకృష్ణ గౌడ్‌కు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు అందుకోవడం తనకు ఎంతో



అవార్డు అందుకుంటున్న బాలకృష్ణగౌడ్

గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు తనలో మరింత సాహిత్యాసక్తిని పెంపొందించి, భవిష్యత్తులో ఇంకా మంచి సృజనాత్మక రచనలు చేయడానికి ప్రేరణనిచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ధన్వాడ ప్రాంతానికి చెందిన పలువురు సాహిత్యాభిమానులు, కళాకారులు బాలకృష్ణ గౌడ్‌ను అభినందిస్తూ, ఆయనకు మరింత ఉన్నత స్థానం దక్కాలని ఆకాంక్షించారు.

## ఎంపీ సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం

### బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి....

**ఆత్మకూర్ జూలై 13, ప్రభాతవార్త:** ముక్తల్ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనులు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ సహకారంతో వేగవంతం చేయనున్నట్లుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని జాతర మైదానంలో క్రీడాకారుల అభ్యర్థన మేరకు 240 వాట్స్ లైట్లు సొంత నిధులతో వీక్షించేందుకు పనులు త్వరలోనే ప్రారంభించే నేపథ్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని మోతంపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు సొంత నిధులతో బోర్ వేయించడమే కాకుండా తక్షణమే మోటారు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించనున్నట్లుగా లక్ష్మీ కాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యాశాఖ సాక్షాత్తు ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నప్పటికీ డిగ్రీ కళాశాలలో కనీసం మంచిరెడ్డి సౌకర్యం కల్పించకపోవడం ఇంతవరకు సమంజసమని లక్ష్మీ కాంత్ రెడ్డి ప్రశ్నించారు. అంతేకాకుండా కళాశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన పక్షంలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సహకారంతో పనులు పూర్తి చేయునట్లుగా ఆయన తెలిపారు. మక్తల్ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లుగా ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం పనులు ప్రారంభించకపోవ డం పట్ల ప్రజలలో సహనం పెరిగిపోతుందని ఆయన అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం అభివృద్ధికి సహకరించకపోవడమే కాకుండా ప్రతిపక్ష నేతలపై నోరు పారేసుకోవడం



లైటింగ్ పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న లక్ష్మీ కాంత్ రెడ్డి

అలవాటుగా మారిపోయిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్విధామంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ఆత్మకూర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షులు సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు బిజెపి కౌన్సిలర్లు భరత్, జ్యోతి జిందె శ్రీనివాసులు , గుంటుపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎల్లన్న బిజెపి నాయకులు రాజు తదితరులతోపాటుగా పలువురునాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ విద్యార్థికి ఆర్థిక సాయం

**కోయిలకొండ జులై 13, ప్రభాతవార్త :** త్రిబుల్ ఐటీ ఆలిండియా ర్యాంకర్ మూడవత్ రాము నాయక్‌కు పైచదువుల నిమిత్తం మండలంలోని అనంతపూర్ గ్రామ సర్పంచ్ రామకృష్ణ యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. త్రిబుల్ ఐటీలో రాము నాయక్ కు ఉత్తరప్రదేశ్ లో సీటు రావడంతో చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితి అడ్డురావడంతో విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ రామకృష్ణయాదవ్ వెంటనే స్పందించి పంచాయతీ పరిధిలోని రోకలిగుట్ట గిరిజన తండా కు వెళ్లి త్రిబుల్ ఐటీలో ఆల్ ఇండియా 1473ర్యాంకు సాధించడంతో రాము నాయక్‌ను సన్మానించి అభినందించారు. చదువుపరంగా 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ఇలాంటి ఆణిముత్యాలు దేశస్థాయిలోకి వెళ్లి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, కేశవులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

**జడ్చర్ల జూలై 13,ప్రభాతవార్త :** జడ్చర్ల మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులతో బిజెపి మండల స్థాయి బూతు లెవెల్ ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు యాట రామ కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి బిఎల్ఏ టు ఇంటింటికి తిరిగి ఎస్ఐఆర్ ఫామ్ ను ఫిలప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ పూలమోని నర్సింలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి, మండల ఇంచార్జ్ శామల నరసింహులు, బాలవర్ధన్‌గౌడ్, యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఓబీసీ అధ్యక్షులు శివ కుమార్ యాదవ్, యువమోర్చా అధ్యక్షులు కొండగణపతిగుప్తా, గిరిజన మోర్చామండల అధ్యక్షులు మోహన్‌నాయక్, యాదగిరి, లింగం, జీవన్, ధనుంజయ్, కాశన్న, తిరుపతి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశైవాక్షయోగం పూజలు ప్రత్యేకం

**అచ్చంపేట, జులై13 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలో మహాశైవాక్షయోగం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మాసశివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సోమవారం రావడంతో శ్రీభక్తమార్కండేయ శివాలయంలో ఉదయం నుండే భక్తులు శివుడిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, శివారాధన చేశారు. ఆలయఅర్చకులు చిదంబరశర్మ మాట్లాడుతూ ఈరోజు శివునికి పూజలు, అభిషేకాలు చేయడం వల్ల వంద మహాశివరాత్రుల పుణ్య ఫలితాన్ని ఇస్తుందని సకల పాపాలు తొలగిపోయి సుఖసంతోషాలు చేకూరుతాయని తెలిపారు.

## పిల్లలకు నట్టల నివారణ మాత్రలు

### మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్

**నవాబుపేట, జులై 13 ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల దినోత్సవం ఎన్‌డిడి సందర్భంగా నవాబుపేట ప్రైమరీ స్కూల్లో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. శ్రావణ్ కుమార్ వైద్య సిబ్బంది విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు అందించారు. మండలంలో 1నుంచి 19 సంవత్సరాల పిల్లలు 12144 మంది ఉన్నారని, పిల్లలందరికీ నట్టల నివారణ మాత్ర మింగించడం జరుగుతుందని ఎవరైనా పిల్లలు మిస్ అయితే ఈనెల 20వ తేదీరోజు వాళ్లందరికీ ఈ నివారణ మాత్రం అందిస్తారని తెలియజేశారు. ఈమాత్రలు తీసుకోవడం వలన పిల్లల్లో రక్తహీనత తగ్గించి మానసికంగా మరియు శారీరకంగా ఎదుగుతారని మందబుద్ధి తగ్గిపోతుందని తెలియజేశారు. కావున పిల్లలందరూ తప్పకుండా ఈమాత్ర తీసుకోవాలని సూచించారు. పురుగులకు బాయ్ బాయ్ ఆరోగ్యానికి హాయి హాయ్ అని పిల్లలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, బాలమ్మ, శరభలింగం, శారద, శకుంతల, మాధవి పాల్గొన్నారు.

## తపస్ జిల్లా ధర్నాకు తరలిరండి

### మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్

**మద్దూరు, జులై 13 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఈ నెల 14న జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్కు వద్ద నిర్వహించే జిల్లా ధర్నాను విజయవంతం చేయాలని తపస్ మద్దూరు మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి వసంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మద్దూరు మండలం నందిపహాడ్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పీఆర్‌సీని వెంటనే ప్రకటించడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయడం, సీపీఎస్ రద్దు, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం, జీఓ 317లోని లోపాల సవరణ, డీఎస్సీ-2018 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులంతా పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కుర్మయ్య, కోశాధికారి శ్రీనివాసులు, సభ్యులు భరత్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు వివరాలు నమోదయ్యేలా చూడాలి

**ఖిల్లా గణపురం జులై 13, ప్రభాతవార్త:** ప్రతి ఓటరు వివరాలు నమోదయ్యేలా బిఎల్‌ఓలు తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 37వ వార్డులో జరుగుతున్న ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలను నింపే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బిఎల్ఓ సిబ్బంది ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా నింపబడుతున్న విధానాన్ని దగ్గరుండి పరిశీలించి తగు సూచనలు చేశారు. సమయం దగ్గర పడుతోందని బిఎల్వోలతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను నింపి వాటికి వారి ఫోటోలతో పాటు ఆధార్ కార్డు సమాచారాన్ని ఇచ్చే విధంగా తగు బాధ్యతలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ఏమరపాటుగా ఉంటే ఓటు హక్కు కోల్పోయి ప్రమాదంఉందని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఈపనిని పూర్తిచేయాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే పూర్తిస్థాయి సమాచారం అంద జేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బిఎల్ఓలతోపాటు పిఎసిఎస్ ఉపాధ్యక్షులు రాజు, ఉప సర్పంచ్ మంజుల, వార్డు సభ్యులు శిరీష, జిపిఓ, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పరిశీలించిన సర్పంచ్

**పెద్దమందడి, జులై 13 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం తీరును తెలుసుకునేందుకు పెద్దమందడి మండల వనిగిళ్ళ ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత రుచి పరిశుభ్రత పై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి పోషక విలువలతో కూడిన నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ స్వయంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన వడ్డించారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు గ్రామ యువకులతో కలిసి విద్యార్థులతో సహా పనికి భోజనం చేసి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం విద్యాభివృద్ధికి గ్రామ పంచాయితీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలస శ్రీనివాస్ గౌడ్, గ్రామ పంచాయత్ కార్యదర్శి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేను వేగవంతం చేయాలి

**చిన్నచింతకుంట, జులై 13 ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను వేగవంతం చేయాలని తహసిల్దారు ఎల్లన్న అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని బండర్ పల్లి, లాల్ కోట, నెల్లికొండి, చిన్న వడ్డేమాన్ గ్రామాలలో ఎస్ ఐ ఆర్ సర్వే ను పరిశీలించారు. ప్రతి ఇంటికి ఎస్ ఐ ఆర్ సర్వే బృందం వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని ఆయన సూచించారు. ఎన్యూమ నేటర్ పత్రంలో తప్పులు దొర్లకుండా పారదర్శకంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. 2002 ఓటర్ జాబితాకు సంబంధించిన యాప్‌ను బిఎల్‌వోలకు అందుబాటులో ఉంచామన్నారు. తమ ఓటును ఎస్ ఐ ఆర్ సర్వేలో నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఇప్పటికీ మండలంలో 50 శాతం పైగా సర్వే చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సర్ సర్వేలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా అధికారుల బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. తహసిల్దార్ వెంట డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రగతి వెలుగులు..

**హైమాక్స్ లైట్ల ప్రారంభోత్సవంలో మండల నాయకులు**

**నవాబుపేట, జులై13 ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రగతి వెలుగులు చిమ్మే హైమాక్స్ లైట్లను సోమవారం జిల్లామాజీడిసిసి అధికారప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మండల అధ్యక్షుడు తానెం సురేష్, మండలనాయకుల సమక్షంలో హైమాక్స్లైట్లను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం కాకర్లపాడు దయాపంతులపల్లి చౌడూరుగ్రామంలో ఏర్పాటుచేసిన లైట్లనువారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హైమాక్స్ లైట్లు కేవలం వెలుతురును ఇవ్వడమే కాకుండా, గ్రామకూడళ్లలో వ్యాపారాల అభివృద్ధికి, మహిళలు, వృద్ధుల సురక్షిత ప్రయాణానికి ఎంతో దోహదపడతాయన్నారు. మండలఅధ్యక్షుడు తానం సురేష్ మాట్లాడుతూ గ్రామాల ప్రగతికి ఇవి నిదర్శనంఅని శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అనిరుధ్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి కాకర్లపహాడ్ దయపంతులపల్లి, రేకుల చౌడపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నేడు ధర్నా

**పెండింగ్ డిఏలు, మెడికల్ బిల్లులకై తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి**

**నాగర్‌కర్నూల్, జులై 13 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల పట్ల తెలంగాణ ప్రభుత్వ వైఖరి పై నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహిస్తున్నట్టు తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మనెమోని శేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్‌జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ధర్నా కార్యక్రమం మంగళవారం కొల్లాపూర్ చౌరస్తానందు నిర్వహించబోయే ధర్నాకార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దు పాత పెన్షన్ విధానం అమలు ఉపాధ్యాయ అర్హత పరీక్ష, పిఆర్‌సి, పెండింగ్ డిఏలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, టి ఎస్‌జిఎల్‌ఐ, హెల్త్ కార్డులు, 2003డీఎస్సీ వారికి పాతపెన్షన్, కేజీబీవీ, మోడల్ స్కూల్ , రెసిడెన్షియల్ పాఠశాలల సమస్యలు, 190 జీవో , జీవో 25, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వంటి అనేక సమస్యలపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్నా కార్యక్రమం చేపట్టింది. కావున ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసన తెలుపాలని ఆహ్వానం పలికారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**పెబ్బేరు, జులై 13, ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి సేవింపజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ పేగు పురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. వీటి నివారణకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేస్తోందని వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డా. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూపర్వైజర్లు దామోదర్, లీలమ్మ, అసిస్టెంట్ రాజశేఖర్, ఆశా వర్కర్లు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి సేవింపజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భద్రాసేన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దమందడి, జులై 13 ప్రభాతవార్త :** ఓటర్ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామ సర్పంచ్ చిట్యాల వెంకటయ్య పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఓటరు జాబితాలో పేర్లు చిరునామా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నులిపురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం

**మదనాపురం, జులై 13 ప్రభాతవార్త:** నులి పురుగుల నివారణతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ శారద రామకృష్ణ, ఎంఈఓ నాగరాజు, డా. భవాని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నులిపురుగుల ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని, నులిపురుగుల నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అపరిశుభ్రత వల్ల నులిపురుగుల వ్యాప్తి జరుగుతుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు, నులి పురుగులు పిల్లల మానసిక ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతాయని, ఎలాంటి అశ్రద్ధ చేయకుండా వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. వంద శాతం మాత్రల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క మహేష్, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్, ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ సురేష్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన మానవజన్మ హక్కు

**కల్వకుర్తి, జులై 13 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఓటును మిస్ కాకుండా చూసుకోవాలని, కల్వకుర్తి ప్రత్యేక ఇన్సెంటివ్ రివిజన్ ఓటర్ సమగ్ర నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ 20వ వార్డు కాలనీలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను సందర్శించి, అధికారుల పనితీరును పరిశీలించారు. అలాగే ప్రజలకు ఓటర్ నమోదు, వివరాల సవరణ మార్పులు చేర్పులపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు కావాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని అర్హులైన ప్రతి ఒక్కరూ పేరు ఓటర్ జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రక్రియకు ప్రజలు పూర్తి సహకారాలు అందించాలని కోరారు. ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఒక్కరు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించు కోవాలని ప్రజల ఓటు హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా

# భూ సర్వేలు వేగవంతం చేయాలి

- లైసెన్సుడ్ సర్వేయర్లతో జిల్లా కలెక్టర్
- సమీప ప్రజలకు సకాలంలో
సేవలు అందించడంలో సర్వేయర్లు భాగస్వాములు కావాలి...
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి భూసమస్యల పరిష్కారాన్ని విజయవంతం చేయడంలో లైసెన్సుడ్ సర్వేయర్లు కీలక పాత్ర పోషించాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో అందుతున్న భూ సర్వే దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలోని లైసెన్సుడ్ సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన అంశాలను సమావేశంలో సర్వేయర్లకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, భూ వివాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో పలు నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. భూ సర్వేల నిర్వహణలో లైసెన్సుడ్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి మండలంలో వచ్చే భూ సర్వే దరఖాస్తులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సర్వేయర్లు ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా సకాలంలో సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్లకు ప్రోత్సాహం కల్పించేందుకు భూ సర్వే నిర్వహించిన ప్రతి ఎకరానికి రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 చొప్పున పారితోషికం చెల్లించాలని నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సర్వేలను వేగంగా పూర్తి చేయాలని, భూ సర్వేల నిర్వహణలో చురుకుగా పాల్గొనాలని సర్వేయర్లను కోరారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి సర్వేయర్ పనిచేయాలని కలెక్టర్ అన్నారు. సర్వేల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఖచ్చితమైన సర్వేలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ యజమానుల మధ్య వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులు, సరిహద్దులు, భూమి వివరాలను సమగ్రంగా పరిశీలించి సర్వేలు పూర్తి చేయాలని, సర్వేల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి సర్వేయర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించిన లైసెన్సుడ్ సర్వేయర్లు, ప్రభుత్వం నిర్ణయించిన పారితోషికం, సర్వేల నిర్వహణ విధానం తదితర అంశాలపై జిల్లాలోని సర్వేయర్లందరితో సమావేశమై సమగ్రంగా చర్చించి తుది నిర్ణయాన్ని త్వరలో జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తామని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సానుకూలంగా పరిశీలిస్తామని, జిల్లాలో భూ సర్వేలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో, జిల్లా సర్వేయర్ గిరిధర్, రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన లైసెన్సుడ్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ గర్జన జయప్రదం చేయండి...


నిరుద్యోగ గర్జన కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**నాగర్ కర్నూల్, జులై 13 ప్రభాతవార్త :** నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జాబ్ కేలండర్ విడుదల చేయాలని జులై 15న జరిగే నిరుద్యోగ గర్జనను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిరుద్యోగ గర్జన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో జులై 15వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో నిండు సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశాల అనంతరం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా తాము అధికారంలోకి వస్తే ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ భృతి రూ.4000 వేలు ఇస్తామని రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తామని ఇప్పటివరకు ఆ దిశగా హామీలు నెరవేర్చకపోగా రాజీవ్ యువ వికాసాన్ని కేవలం కాగితాలు తీసుకోవటం వరకే పరిమితం చేసి ఇప్పుడు దాని ఊసు కూడా ఎత్తకపోవడం నిరుద్యోగ్యాలను మోసం చేయడమే అన్నారు. గతంలో పోలీసు శాఖలో 20వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి 7000 ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మోసపూరిత మాటలకు నిదర్శనమని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ యువత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకై పోరాటాల ద్వారానే సాధించుకోవాలని కదం తొక్కాలని జులై 15వ తేదీన జరిగే మహాధర్నాలో వేలాదిగా నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు, శ్రీనివాసులు, సురేష్, సుభాష్, కుర్మయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన వర్షాలతో రైతుల ఆందోళన


జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ నాయకులు

**వనపర్తి, జులై13, ప్రభాతవార్త:** ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వర్షాలతో సాగుపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి రాబర్ట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం 17జిల్లాలలో లోటు వర్షపాతం నమోదయిందన్నారు. వనపర్తి జిల్లాలో వర్షాలు తగ్గటంతో 7.39 శాతం భూమి సాగు అయిందన్నారు. పడిన కొద్దిపాటి వర్షాలకే పత్తి కంది తదితర మెట్ట పంటలను వేసినా మొలకెత్తక నష్టపోయారన్నారు. భూగర్భ జలం తగ్గటంతో బోర్లు కూడా నీరు ఇవ్వని పరిస్థితి కనిపిస్తోందని, వరికి బదులు ప్రత్యామ్నాయంగా మెట్ట పంటలు పండించే రైతులకు ఎకరాకు రూ. 8000 ప్రోత్సాహక నగదు అందజేయాలన్నారు. నకిలీ కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని, మెట్ట పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. పంట మార్పిడి కోసం అవసరమైన చర్యలు అవగాహన కల్పించాలన్నారు. పండించిన మెట్ట పంటకు గ్యారెంటీగా మద్దతు ధర లభించేందుకు మార్కెట్ శక్తులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి అన్ని స్థాయిల్లో ఆదుకునేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేయాలన్నారు. జిల్లాకు కేఎల్ఐ భీమా జూరాల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించే చర్యలు తీసుకోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి మొదటి మోటారు వెట్ రన్ కు అధికారులను సీఎం ఆదేశించారని, ఇది శుభ పరిణామమని, అలాగే ఇతర ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించే అవకాశాలను పరిశీలించాలన్నారు. రైతాంగ సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే రైతులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. నేతలు రమేష్, యూసుఫ్, వంశీ పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాలల ప్రారంభోత్సవం




కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజు

**దామరగిద్ద, జులై13 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలో 2026-27 విద్యా సంవత్సరానికి మంజూరైన పూర్వ ప్రాథమిక పాఠశాలల ప్రారంభోత్సవం, అక్షరాభ్యాసం కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, మండల విద్యాధికారి కృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో దామరగిద్ద మండలానికి మొత్తం ఐదు పూర్వప్రాథమిక పాఠశాలలు మంజూరయ్యాయి. సీపీఎస్ దామరగిద్ద, ఎంపీపీఎస్ మొగల్మడక, ఎంపీపీఎస్ సజనాపూర్, ఎంపీపీఎస్ కంసాన్‌పల్లి, ఎంపీపీఎస్ క్యాతన్‌పల్లి. ఈ సందర్భంగా దామరగిద్ద, మొగల్మడక, సజనాపూర్, కంసాన్‌పల్లి పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజు, ఎంఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాలుగుసంవత్సరాల వయస్సుగల చిన్నారులను పూర్వప్రాథమికపాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య బలోపేతానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు అనంతమ్మ, కనికి రెడ్డి, రాములు, సుశీల ఉపసర్పంచ్‌లు లక్ష్మి[illegible], అంజప్ప, సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం సురేష్, ప్రధానోపాధ్యాయులు అరుణ, చందు జమాన్, సునీత భాయ్, లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ ఈదప్ప, బిజెపి సీనియర్ నాయకులు గోపాల్‌రావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### టెక్నికల్ అధికారులు సహకరించకపోవడంతో

# నత్తనడకన సాగుతున్న ఎస్ఐఆర్ సర్వే


ఓటరు నమోదు ప్రక్రియ పై సూచిస్తున్న ఉప తహసీల్దార్ రమేష్

**ఉప్పునుంతల, జులై 13 ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో నిర్వహిస్తున్న ఓటర్ సవరణ ప్రక్రియ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో అధికారులు సహకరించకపోవడంతో మండలంలో ఎస్ఐఆర్ సర్వే నత్త నడకన కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోనే నాగర్ కర్నూల్ జిల్లా ముందు వరుసలో నిలవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ టెక్నికల్ అధికారులుగా పంచాయతీ కార్యదర్శులు, నియమించినప్పటికీ కొన్ని గ్రామాలలో వారు సహకరించకపోవడంతో పాటు సోమవారం ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించడానికి వెళ్లిన తహసీల్దార్ అద్దంకి సునీత పట్ల కంసానిపల్లి పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కింది స్థాయి సిబ్బందితో ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను కొనసాగిస్తూ నేను చేయను ఎవరికి చెప్పు కుంటావో చెప్పు అంటూ నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మండలంలో జిల్లా కలెక్టర్ నియమించిన టెక్నికల్ అధికారులు కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేయడంతో నత్తనడకన కొనసాగుతోంది. మండలంలో విజయవంతంగా ఓటర్ సవరణ ప్రక్రియ కొనసాగించేలా అందరు సహకరించాలని తహసీల్దార్ అద్దంకి సునీత కోరారు. అదేవిధంగా మండలంలో తహసీల్దార్ సుడి గాలి పర్యాటన చేశారు. ఉప తహసీల్దార్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, ఎస్ఐఆర్ సర్వే సూపర్వైజర్ లు అబ్రహర్, ఆదిత్య, ఎఆర్ఐ సిహెచ్ శివ, జిపిఓ లు రమేష్, సతీష్, వెంకటేష్, ఆంజనేయులు, శంకర్, ఉమాదేవి, రాములు పాల్గొంటున్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**ఇంటింటికీ పండ్ల మొక్కల పంపిణీ : సర్పంచ్**

**మదనాపురం, జులై 13 ప్రభాతవార్త :** మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ సంరక్షించాలని సర్పంచ్ ఆఫ్రీన్ బేగం అంజద్‌అలీ తెలిపారు. మండల పరిధిలోని రామన్ పాడ్ గ్రామంలో సోమవారం హోమ్ సీడ్ ప్లాంటేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఇండ్ల ఆవరణల్లో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఇంటింటికీ ఆరు చొప్పున మొక్కలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాధ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ నుసూరత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్

**అనుమతి లేని వైద్య సేవలు నిర్వహించే వారిపై చర్యలు తప్పవు**


ఆర్.ఎం.పి ఆసుపత్రిని సీజ్ చేస్తున్న అధికారులు

**వనపర్తి, జులై 13, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా రాయనిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రాజశేఖర్ ఆర్ఎంపి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన వ్యక్తిగత ఫిర్యాదు మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక బృందం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించింది. ఈనేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను సీజ్ చేయడం జరిగింది. జిల్లావైద్య, ఆరోగ్య అధికారి ఆదేశాలమేరకు ప్రత్యేకబృందం ఈచర్యలు చేపట్టింది. అనుమతులు లేకుండా వైద్య సేవలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అనుమతులు పొందిన, నమోదిత వైద్యసంస్థలలో మాత్రమే వైద్య సేవలు పొందా లని, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు.

## సర్ ప్రక్రియలో భాగంగా

## బూత్ వైస్ గా పరిశీలించిన గ్రామ సర్పంచ్

**పెద్దమందడి, జులై 13 ప్రభాతవార్త :** సర్ ప్రక్రియలో భాగంగా పెద్దమందడి మండలం పాము రెడ్డి పల్లి గ్రామానికి సంబంధించిన ఎలక్షన్ ఫార్మ్‌ను సర్పంచ్ మధిర మంజుల పరిశీలన చేసి సర్ ప్రక్రియ వేగం చేయాలని బూత్ ఆఫీసర్లకు సూచన చేయడం జరిగింది. సర్ ప్రక్రియలో టెక్నికల్ ఏమైనా వస్తే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. పామ్‌రెడ్డి పల్లిలో మొత్తం 78 మాత్రమే ఆన్‌లైన్ అయిందని దీనిని వారం రోజుల్లోనే మొత్తం పూర్తి చేయాలని 100కు చేరుకోవాలని బూతులు ఆఫీసర్లకు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతి, బిఎల్ఓలు లక్ష్మి బియల్, కొంకని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయానికి

## రోడ్డు మార్గం

**ఉప్పునుంతల, జులై13 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో 1300 సంవత్సరాల క్రితం వెలసిన పురాతన ఆలయానికి గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి సహకారంతో రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఆలయాన్ని ఆదరించక పోవడంతో గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిపుణులను తీసుకొచ్చి ఆలయ చరిత్రను వెలుగులోకి తెచ్చారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామం నుంచి శివాలయం సమీపంలో ఉన్న జమ్మి చెట్టు వరకు రోడ్డు మార్గం వేశారు. పురాతన ఆలయాన్ని వెలుగులోకి తీసుకొచ్చి శివాలయంలో బ్రహ్మోత్సవాలు జరిగే విధంగా చొరవ తీసుకున్న గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, సిఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అలంపూర్ నియోజవర్గానికి

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాక

**వడ్డేపల్లి, జులై 13 ప్రభాతవార్త :** నేడు అలంపూర్ నియోజకవర్గానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నారు. జులేకల్ వద్ద భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. మేడికొండ, పచ్చర్ల, జులేకల్, పుల్లూరు, విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం చేయనున్నారు. ముఖ్యఅతిథులుగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డా.ఎస్.ఏ సంపత్ కుమార్ పాల్గొంటారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఇందుకు గాను వడ్డేపల్లి మండలం జులేకల్ వద్ద భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయడం జరిగింది. అలంపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరకై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.

## వరుణ దేవా.. కరుణించవయ్యా



ట్రాక్టర్ల పై కృష్ణ జలాలను తీసుకొస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జులై 13 ప్రభాతవార్త:** వర్షాలు కురువక రైతన్న విలవిలలాడిపోతున్నాడు. తాము వేసుకున్న పంటలకు వరుణుడు కరుణించకపోవడంతో పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాలలో కృష్ణ జలాలతో శివలింగాన్ని జలదిగ్బంధం చేస్తే వరుణుడు కరుణిస్తాడని ప్రజల విశ్వాసం.. సోమవారం మండలంలోని కురుమూర్తి గ్రామంలో కృష్ణ జలాలను రైతన్నలు తీసుకురాగా గ్రామస్తులు మంగళ హారతులతో స్వాగతం పలికి పురవీధుల గుండా ఊరేగింపుగా శివాలయానికి పవిత్ర జలాలను చేర్చారు. అక్కడ ఆలయ అర్చకులు పవిత్ర జలాలతో శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. శివయ్య ..వరుణుడిని కరుణించి మా పంటలు సమృద్ధిగా పండించేలా దీవించవయ్యా అంటూ గ్రామస్తులు, రైతన్నలు వేడుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిపై కేసు నమోదు

**వెల్దండ, జూలై13 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై చోటు చేసుకున్నప్రమాదాలపై కేసు నమోదైనట్లు ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాఘాయిపల్లి గ్రామ సమీపంలో ఆమనగల్ మండలనికి చెందిన చెందిన గణేష్ ఆదివారం రాత్రి వెల్దండలో పని ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై తన సొంత గ్రామానికి వెళుతుండగా, చెన్నంపల్లి గ్రామానికి చెందిన మూడవత్ హనుమంతు అతి వేగంగా కారుతో ముందు వెళ్తున్న బైక్ పై ఉన్న వ్యక్తిని ఢీకొనడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఇస్లావత్ దేవి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

**రెండు కార్లు ఢీ:** వెల్దండ మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రాఘాయిపల్లి గ్రామ సమీపంలో సోమవారం ఉదయం ఎదురెదురుగా కార్లు ఢీకొనడంతో నాగర్ కర్నూల్‌కు చెందిన జాజుల రోహిత్ రెడ్డి ఆమనగల్లు నుండి కల్వకుర్తి వైపు వస్తుండగా కడారి రమేష్‌యాదవ్ తన ఫార్చునర్ కార్‌లో హైదరాబాదు వెళ్తుండగా కారులో ఉన్న రోహిత్‌రెడ్డి తలకు గాయాలు కాగా రెండు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోహిత్‌రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుద్ఘాతానికి వ్యక్తి మృతి

**ఉప్పునుంతల, జులై 13 ప్రభాతవార్త :** మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందినరాజపుత్ర వెంకటేశ్వర సింగ్(37) సోమవారంవిద్యుత్ ఘతానికి మృతి చెందినట్లు ఎస్ఐ పుట్ట మహేష్ తెలిపారు.ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు రోజు వారిగా తన వ్యవసాయ పొలానికి వెళ్లాడు. సాగు చేసుకున్న పత్తి పంట నీరు పెట్టడానికి వెళ్లగా ,విద్యుత్ మోటారు నడవడంలేదని మోటార్‌కు సరఫరా అయ్యే విద్యుత్‌తీగలను సరి చేస్తుండగా విద్యుత్‌సరఫరా కావడంతో వెంటనే షాక్ కొట్టడంతో అక్కడి కక్కడే ప్రాణాలు వదిలినట్లు ఎస్ఐ వివరించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.మృతుని భార్య రాజ పుత్ర పూజ బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుట్ట మహేష్ తెలిపారు.

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు...**

తిప్పాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజపుత్ర వెంకటేశ్వర సింగ్ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుకట్ట అనంతరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్య లను పరామర్శించి భరోసాకల్పించారు.అయనతో పాటు అచ్చంపేట మాజీ ఎంపిపి రామనాథం,సర్పంచ్ రాజపుత్ర మహేష్‌సింగ్,కొత్త అచ్యుతారెడ్డిలు ఉన్నారు.

## ఓటర్ల జాబితాపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలి



సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్

**లింగాల,జులై 13,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తంగా చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలని రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ సూచించారు. సోమవారంరాయవరం గ్రామంలో సర్ ప్రక్రియ అమలుతీరు పరిశీలించి తగు సూచనలు చేశారు.సర్పంచ్ పబ్బతి శ్రీనుయాదవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరిపేరు ఓటర్ల జాబితాలోఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు, తప్పులు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే బిఎల్ఓ, బిఎల్ఎ దృష్టికి తీసుకురావాలని సూచించారు.సర్ లక్ష్య సాధనలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్రకీలకమని అందరూ సమన్వయంతో పనిచేసి సర్‌ప్రక్రియ విజయవంతం చేయాలన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలి



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జోగి రాజు

**దామరాగిద్ద,జులై 13 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని లోకుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పత్రాల పరిశీలన కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా సాగింది. గ్రామ సర్పంచ్ జోగి రాజు స్వయంగా శిబిరాన్ని పర్యవేక్షిస్తూ పత్రాల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. గ్రామ గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో గ్రామస్థులు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల వివరాలు నమోదు చేసే ప్రక్రియ చేపట్టారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని సంబంధిత సిబ్బందికి సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొని లబ్ధిదారుల వివరాలను రికార్డులతో సరిపోల్చి నమోదుచేశారు. అలాగే గ్రామస్థుల నుంచి వినతులు, సూచనలను స్వీకరించారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ జోగి రాజు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు

**చిన్నంబావి, జులై 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా చిన్నంబావి మండల తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వడ్డెమాను బిచ్చన్న పూరి గుడిసెలను పరిశీలించారు. దరఖాస్తుదారుల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిఫారసు చేస్తూ.. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిజమైన అర్హులను గుర్తించి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

- ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు అదే మార్గం
- డీసీఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్
- యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్లతో విద్యార్థుల సత్కారం



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేస్తున్న దృశ్యం

**వనపర్తి, జులై13, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి జీవిత విజయానికి తొలి అడుగు. యువతలో అవగాహన పెరిగితేనే వ్యసన రహిత, సురక్షి త సమాజ నిర్మాణం సాధ్యమ వుతుంది. విద్యార్థినుల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రతి విద్యార్థి "యాంటీ డ్రగ్ సోల్జర్"గా సమాజంలో చైతన్యం తీసుకురావాలని వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు అంతర్జా తీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలన, విద్యార్థినుల భద్రత, మహిళల రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాద కద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీ ల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈగల్ పార్టీ అవగాహన విభాగం డీఎస్పీ బుచ్చయ్య ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు, పతకాలు అందజే శారు. "యాంటీ డ్రగ్ సోల్జర్" సర్టిఫికెట్లను డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, ఎస్సై అంజాద్, కళాశాల ప్రిన్సిపాల్ నవీన, వైస్ ప్రిన్సిపాల్ సంయుక్తంగావిద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని,సమాజ ప్రశాంతతను దెబ్బతీసేమహమ్మారి వంటివని అన్నారు. ఒకసారి వాటికి బానిసైతే విద్య,ఆరోగ్యం, వ్యక్తిత్వం, కుటుంబ బంధాలు, జీవిత లక్ష్యాలన్నీ దెబ్బతింటాయని పేర్కొన్నారు. యువత తమ జీవిత లక్ష్యాలపై దృష్టి సారించి, వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. "యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ కేవలం ఒక గుర్తింపు మాత్రమేకాదని, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. ప్రతి విద్యార్థి తనకుటుంబం,స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్పిస్తూ, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు లేదా ఇతర వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 1908 టోల్ ఫ్రీ సేవలను అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని వివరించారు. మహిళల భద్రత, యువత సంక్షేమం, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది 400 మంది

## 15న కొత్తకోటకు ముఖ్యమంత్రి రాక

**వనపర్తి, జులై 13, ప్రభాతవార్త:** ఈనెల, 15న రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తకోట పర్యటనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన పై సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. జూలై, 15న రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం 2.00 గం.లకు కొత్తకోట చేరుకొని 2.15 గంటలకు ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల చేరుకొని కొత్తగా నిర్మించిన పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషించనున్నారని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకుఅన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు వేదిక, బారికేడింగ్, మైక్ సిస్టమ్ బాధ్యతలు అప్పగించారు.పోలీస్‌శాఖ బందోబస్తు బాధ్యతలు నిర్వహించాలని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం, పిల్లలకు మంచినీరు తదితర బాధ్యతలుఅప్పగించారు.చుట్టూ పక్కల పాఠశాల, కళాశాలల నుండి విద్యార్థులను బస్సులో జాగ్రత్తగా తీసుకువచ్చి తిరిగి తీసుకువెళ్ళే బాధ్యతలనుఅప్పగించారు.అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్యా నాయక్,అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, డిఈఓ యాదయ్య, డీఎస్పీ బాలాజీ నాయక్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రజనీకాంత్,మేడం శ్రావ్య, హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శివ రుద్రుడికి అభిషేకం

**దేవరకద్ర, జులై 13 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో స్థానిక శివాలయంలో ఆరుద్ర నక్షత్ర సోమవారం కలసి రావడం అత్యంత పుణ్యకరమైన పర్వదినం కావడం వల్ల శివలింగానికి పంచామృతాలతో మహన్యాస రుద్రాభిషేకం జరిగినది. కలశ పూజ గణపతిపూజ,అమ్మవారికికుంకుమార్చన కార్యక్రమము అనంతరము మహా శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర వివిధ రకాల పండ్లతో రుద్రం నమకం చమకంతో అభిషేకాలు, బిల్వాష్టకము, శివాష్టకం,లింగాష్టకము నైవేద్యము, మహా మంగళహారతి తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు.సురేష్ స్వామి మాట్లాడుతూ పూజా కార్యక్రమానికి శివుడికి ఇష్టమైన సోమవారం. ఆరుద్ర నక్షత్రము ఒకేరోజు రావడంచాలా అరుదు.ఇటువంటి రోజున శివుడినిపూజిస్తే సమస్త కోరికలు సిద్ధిస్తాయని వివరించారు. గ్రామములోని భక్తాదులు మహిళలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**చిన్నంబావి, జులై13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బీచన్న ఆధ్వర్యంలో గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్ పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేశారు.ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు వారికి ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వలన నులిపురుగుల బారినుండి రక్షించబడతామని పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ బీచన్న, మాజీ సర్పంచ్ బీచుపల్లి,ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**భూత్పూర్,జులై 13,ప్రభాతవార్త:** కరివెన రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించాలని బీఆర్ఎస్ నాయకులు, భట్టుపల్లి మాజీ సర్పంచి అంజనేయులు నాయక్,కరివెన ఉప సర్పంచి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం భూత్పూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టక మునుపు ప్రస్తుత ప్రణాళికా సంఘం చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి నేతృత్వంలో ప్రస్తుతం ఎమ్మెల్యే జీఎంఆర్ ఇతర కాంగ్రెస్ నాయకులు, మంత్రులు కరివెన ప్రాజెక్టు భూనిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూస్తామని,2016లో 123జీఒ ప్రకారం ఆర్అండ్‌ఆర్ ప్రకారం రేటునుచెల్లిస్తామని హామీలిచ్చి ఎన్నికలయ్యాక అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి మూడేళ్లు కావస్తున్న నష్టపరిహార ఊసెత్తడంలేదని ఆరోపించారు.2013భూసేకరణ చట్టం ద్వారా రైతులకు ఎక్కువ రేటును కల్పించి ప్రయోజనం కల్పిస్తామన్న కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు ఈ విషయంలో నోరెత్తడంలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవ చూపి,ప్రభుత్వంతో చర్చించి కరివెన రైతులకు మేలు చేయాలని వారుకోరారు.విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చిన్న, ఆగిరి సత్యం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి

**-అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాషిణి**

**భూత్పూర్,జులై 13,ప్రభాతవార్త :** విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు అవిరళ కృషిచేయాలని డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాషిణి విద్యార్థులకు సూచించారు.సోమవారం భూత్పూర్ మండలం తాటికొండ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంబైకాని బాలు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన 'ఎక్స్‌పర్ట్ టాక్' సెమినార్‌లో డాక్టర్ సుభాషిణి ముఖ్య ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికా బద్ధంగా నిరంతం కృషిచేయాలని సూచించారు. మంచి అలవాట్లను అలవరచుకుని దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.

## దివ్యాంగులకు అండగా ఉందాం..

- వారికి మనోధైర్యాన్ని ఇద్దాం
- మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా



దివ్యాంగులకు వీల్‌చైర్లు, ట్రై సైకిళ్ళు పంపిణీ చేసిన కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, జులై 13 ప్రభాతవార్త :** దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగానిలవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ల ద్వారా 2024, 25 ఆర్థిక సంవత్సరానికి గాను శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్స్(9), మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్(7) ఉచిత ఉపకరణాలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ కలెక్టర్ సాయి శివాని, జిల్లా సంక్షేమ అధికారి యస్.జరీనా బేగం ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**నారాయణపేట, జులై13 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రానికి చెందిన కోర వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సోమవారం జిల్లా ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. మన ఊరు-మన బడి పథకం కింద ఉట్కూరు జీపీఎస్ (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల)లో 2023 సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లు ఇప్పటి వరకు విడుదల కాలేదని ఆయన పేర్కొన్నారు. పనులు పూర్తయి చాలా కాలం గడిచినా బిల్లులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిపత్రంలో వివరించారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేసి న్యాయం చేయాలని కోర వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఐసిఎంఆర్‌ను సందర్శించిన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

**మూసాపేట, జులై 13 ప్రభాతవార్త :** మండలంలోని జానంపేట ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగము ఐసిఎంఆర్‌ను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు సోమవారం సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనల గురించి డిఎంహెచ్‌ఓ డా. పున్నం చంద్ర శాస్త్రవేత్తనుఅడిగి తెలుసుకున్నారు. ఈరోజు పరిశోధనలు గ్రామీణ ప్రజల ఆరోగ్య స్థాయిని పెంచడానికి ఉపయోగపడాలని కోరారు. కార్యక్రమంలో డా.రాజు, హనుమంత్, సుభాష్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రేవల్లి, జులై13 ప్రభాతవార్త:** ఏదుల మండల కేంద్రంలోని అనంతపురం గ్రామం కాటామోని శ్రీను, పెద్దిరెడ్డి ఈశ్వరమ్మ పరిస్థితి బాగాలేక అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండెం సుఖేందర్ రెడ్డి, ఆయన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి మేఘన్న అభయస్తం ద్వారా ఒక్కొక్కరికి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో అనంతపురం గ్రామ అధ్యక్షులు అంజి, రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీమణి శివ,తుపాకి రాముడు,సంజీవ, రామచంద్రారెడ్డి,మంతయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలు యాదవ్

**మహబూబ్‌నగర్, జులై13, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డా.బాలుయాదవ్ బైకానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సమ్మయ్యని జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభినందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం, సేవా పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## నులి పురుగు మాత్రలు వేయాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా.ఏ. శ్రీనివాసులు

**భూత్పూర్, జులై13 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థికి నులిపురుగు మాత్రలు వేయించాలని మహబూబ్‌నగర్ జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులు ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా.ఏ. శ్రీనివాసులు జానంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిసందర్శించారు.అక్కడ అందుతున్న ఆరోగ్యా సేవలగురించి సమీక్షించారు. నులిపురుగుల నివారణ కార్య క్రమాన్ని విజయవంతముగా నిర్వహించాలని వైద్యాధికారిణి, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కేజీబీవీని సందర్శించి విద్యార్థులకు జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు.భోజనానంతరము విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. విద్యార్థుల వంట సరుకుల నిల్వను, వంటగదిని, వండిన ఆహార పదార్థాలను పరిశీలన చేసి వంట సిబ్బందికి ఆరోగ్య సూచనలు చేశారు.



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం



ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

- ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యత.. ప్రతి బాధితుడికి న్యాయం
- మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 13 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిస్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, వినతిపత్రాలు, అర్జీలను జిల్లా ఎస్పీ డి.జానకి స్వయంగా స్వీకరించి, బాధితులు తెలిపిన సమస్యలను విన్నారు.ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును పరిశీలించిన జిల్లా ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, కేసుల పురోగతిపైవివరాలు తెలుసుకున్నారు.సమస్యల స్వభావాన్ని బట్టి చట్టపరమైన విధానంలో తక్షణ చర్యలు తీసుకొని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీమాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసంప్రజావాణి కార్యక్రమాన్నిసద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

## సంక్షేమం,అభివృద్ధే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, వాల్మీకి బోయ కార్పోరేషన్ చైర్మన్ గట్టుతిమ్మప్ప, జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి,డిసిసి అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఈ భాస్కర్, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పాటు సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రూ.359.09 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీల అమలును ప్రభుత్వం విజయవంతంగాకొనసాగిస్తోందన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రూ.359.09 కోట్లరహదారి అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు. వనపర్తికి ఐటీ టవర్, రూ.275 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ వంటి అనేక అభివృద్ధికార్యక్రమాలు తీసుకొచ్చామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఇప్పటికే రూ.2 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చామని, మరో రూ.124 కోట్లను మంజూరు చేస్తే వనపర్తిలోని అన్ని ప్రధాన రహదారులను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆనాడు తమ పదవులను త్యాగం చేశారని అన్నారు .తెలంగాణరాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో హ్యామ్ ప్రాజెక్టు ద్వారా రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత రవాణా వ్యవస్థే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రహదారి నిర్మాణం విషయంలో అవసరమైన పరిపాలన అనుమతులన్నింటినీ మంజూరు చేయాలని కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఒక్క ప్యాకేజీలో రూ. 547 కోట్లు, అందులో 4 లైన్ల రోడ్డు నిర్మాణం ఆషామాషీ కాదన్నారు. రోడ్డు వ్యవస్థ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పట్టుదల,ఏమన్నా చేయాలన్న తపనఉన్న నాయకుడని కొనియాడారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే 30వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ఇటీవల ఒకే రోజు 1000 కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి డా.వాకిటి శ్రీహరిమాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ప్రారంభమైనరోడ్ల నిర్మాణ పనులుచారిత్రాత్మకమైనవని అన్నారు. మక్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగామారిందని, దాదాపు పది మంది కలెక్టర్లు, పలువురు ఎమ్మెల్యేలు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధిపేరుతో గొప్పలు చెప్పిందని,కానీ నాణ్యమైన రహదారుల నిర్మాణంలో పూర్తిగా విఫలమైందని విమ ర్శించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొలగించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మక్తల్- నారాయ ణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్‌లు రాధా లక్ష్మారెడ్డి, సదాశివ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, ఆర్అండ్‌బీ సీఈ వెంకటేశ్వర రావు, ఎస్ఈ రాజేందర్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ నమోదు వేగవంతం

**దేవరకద్ర, జులై 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ నమోదు ప్రక్రియనురెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో వేగంగా నిర్వహిస్తున్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్ విజయశాంతి, సింధులతో పర్యవేక్షణలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు చేస్తున్నారు. అవసరమైన ఫారంలను నింపుతూ, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయించి, మరణించిన వలస వెళ్లిన వారి పేర్లు తొలగించాలన్నారు. దొంగ ఓట్లు తప్పుడు నమోదు లేకుండా పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రెటరీజయసుధ, సర్పంచ్ శివకుమార్ ,ఉపసర్పంచ్ గోవర్ధన్, పార్టీ అధ్యక్షుడు విక్రం రెడ్డి ,శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**మక్తల్ టౌన్, జులై 13 ప్రభాతవార్త :** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మక్తల్, కళాశాలను జిల్లా మైనారిటీ అధికారి రషీద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినుల హాజరు వివరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం, బియ్యం నాణ్యత తదితర అంశాలపై చర్చించారు. ప్రతిరోజు భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థినులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.